بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 12.05.2023 (Telugu)**

# దైవాదేశములు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము, జమాఅత్ సాంప్రదాయాల ప్రకారము మజ్లిసె ముశావిరత్ ప్రాముఖ్యత, పదవిదారులు, మజ్లిసె శూరా సభ్యుల బాధ్యతల గురించి ఉపదేశములు

**హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 12.05.2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔
بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰہِ رَبِّ الۡعٰلَمِیۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ۔ مٰلِکِ یَوۡمِ الدِّیۡنِ۔ اِیَّاکَ نَعۡبُدُ وَاِیَّاکَ نَسۡتَعِیۡنُ۔ اِہۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ۔ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ۬ۙ غَیۡرِ الۡمَغۡضُوۡبِ عَلَیۡہِمۡ وَلَا الضَّآلِّیۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆలె ఇమ్రాన్ అధ్యాయపు 120వ సూక్తిని పఠించిరి.

فَبِمَا رَحۡمَۃٍ مِّنَ اللّٰہِ لِنۡتَ لَہُمۡ ۚ وَلَوۡ کُنۡتَ فَظًّا غَلِیۡظَ الۡقَلۡبِ لَانۡفَضُّوۡا مِنۡ حَوۡلِکَ ۪ فَاعۡفُ عَنۡہُمۡ
وَاسۡتَغۡفِرۡ لَہُمۡ وَشَاوِرۡہُمۡ فِی الۡاَمۡرِ ۚ فَاِذَا عَزَمۡتَ فَتَوَکَّلۡ عَلَی اللّٰہِ ؕ اِنَّ اللّٰہَ یُحِبُّ الۡمُتَوَکِّلِیۡنَ

అనగా: అల్లాహ్ విశేషానుగ్రహము వలన నీవు వారి పట్ల కనికరము చూపుచున్నావు. నీవు వారితో మొరటుగా, కఠినాత్ముడవై ప్రవర్తించినచో వారు నిశ్చయముగా నిన్ను వీడి చెల్లాచెదురై పోవుదురు. కనుక వారిని క్షమింపుము. వారికి క్షమాభిక్ష పెట్టమని ప్రార్థించుము. పరిపాలనా వ్యవహారములలో వారిని సంప్రదించుము. నీవు నిశ్చయాత్ముడవై నప్పుడు అల్లాహ్‌ను విశ్వసింపుము. నిశ్చయముగా తన యందు విశ్వాసమున్న వారిని అల్లాహ్ ప్రేమించును.

అనంతరం ఇట్లనిరి. ప్రస్తుతం కొన్ని దేశములలో జమాఅత్ మజ్లిసె శూరా (అభిప్రాయ సమావేశ ములు) నిర్వహించబడుతున్నవి. పలు దేశములలో ముగిసినవి మరి కొన్ని ఇతర దేశములలో నిర్వహించ బడును. శూరా ప్రాముఖ్యత, సభ్యుల బాధ్యతల గురించి ఇంతకు ముందు కూడ నేను సూచనలు అందించాను. చాలా సంవత్సరములు గడిచినవి. కావున నేడు ఈ అంశము గురించి మరల అల్లాహ్ తఆలా ఆదేశములు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము, జమాఅత్ సాంప్రదాయాలు, పద్ధతి గురించి మరల కొన్ని సూచనలు చేయాలని నేను భావించాను. ఇప్పటికే శూరా సమావేశములు ముగిసిన చోట అక్కడి సభ్యులు కూడ ఈ విషయములను వినియోగించుకోవచ్చును. ఈవిషయములను శూరా సభ్యులు గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. ఎందుకనగా మజ్లిసె శూరా ప్రతిపాదనల తర్వాత వర్తమాన ఖలీఫా వాటి గురించి నిర్ణయం తీసుకున్న తర్వాతనే సభ్యుల బాధ్యతలు ప్రారంభమవుతాయి. వాటిని ఆచరించుట, తమ వంతు పాత్ర పోషించుట ప్రతి శూరా సభ్యుని కర్తవ్యము.

నేను పఠించిన సూక్తిలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తఆలా ప్రత్యేక కరుణతో తమ సమాజము కొరకు ఎంతో కనికరము చూపువారిగా ఉండిరని తెలుపుతు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పనిని ముందుకు సాగించు బాధ్యత ఎవరికి అప్పగించబడెనో వారి

స.అ.స భవిష్యవాణీల మేరకు వారి స.అ.స బానిసత్వములో అవతరించిన మసీహ్ మౌఊద్ (అ) లక్ష్యమును నెరవేర్చవలసి ఉన్నదో వారు కూడ ఈ పనిని ఎంతో ఆప్యాయత, కనికరముతో చేయవలెను.

అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. కనికరము చూపకుండా కఠినత్వము చూపినచో, కోపగించు కున్నచో ఈ ప్రజలు దూరమైపోతారు. కావున అల్లాహ్ తఆలా విస్మరించుటకు, క్షమించుటకు, సలహా సేకరించుటకు ఆజ్ఞాపిస్తాడు. ఇదే సూత్రము, బోధనసురించి అభిప్రాయ సేకరణ సమితిలు నిర్వహించ బడుతాయి. ఇవి నిర్ణయించుటవి కాక సలహా సేకరించు సమావేశములని దీని పేరుతోనే తెలుస్తుంది. సలహాల తర్వాత నువ్వు ఏ నిర్ణయము తీసుకున్నను దానిని ఆచరించుము. తద్వారా అల్లాహ్ తఆలా దాని ఫలితములను కూడ అనన్య శుభములతో వెల్లడించును.

నమ్మకము కలిగి వుండు అత్యంత గొప్ప ఉదాహరణ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వములో కనిపించును. అనేక విషయములలో వారికి నేరుగా అల్లాహ్ తఆలా ద్వారా మార్గదర్శనము లభించేది. కాని అల్లాహ్ తఆలా తరపున స్పష్టమైన ఆదేశములు అందని విషయములలో వారు స.అ.స. తప్పక సలహాలు సేకరించేవారు. వారి స.అ.స. ఆదర్శము, అల్లాహ్ తఆలా ఆదేశము జమాఅత్ పదవిదారులు జమాఅత్ సభ్యులతో ఎలా వ్యవహరించవలెనో మనకు సూచించును. కావున మనము కూడ పరస్పరం అభిప్రాయ సేకరణతో పనులు చేయవలెను. అహ్మదియ్యా జమాఅత్‌నకు ఖిలాఫత్ అందించుట అల్లాహ్ తఆలా ఉపకారమే. అందుకే వర్తమాన ఖలీఫా కూడ అల్లాహ్ తఆలా ఆదేశము, మహా ప్రవక్త స.అ.స. ఆదర్శము మేరకు ప్రపంచములోని జమాఅత్‌లతో వారి పరిస్థితులకనుగుణంగా సలహాలు సేకరిస్తాడు. అల్లాహ్ తఆలా కోరినచో ప్రతి విషయములో మహా ప్రవక్త స.అ.స.కు మార్గదర్శము చేసేవాడు. కాని కొన్ని విషయములలో అభిప్రాయాలు సేకరించాలని ఆదేశించెను. మరి కొన్ని విషయముల లో సలహాలు సేకరించి వాస్తవముగా సరైన మార్గములో నడిపించుటకు, పరస్పరం సలహాలు, సహాయము తీసుకోవలెనని ఆదేశించుట సమాజములో ఐక్యత కల్పించుటకే అని తెలుస్తుంది.

దీని గురించి ఒక హదీస్‌తో వివరములు తెలుస్తున్నవి. హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఇట్లు ఉల్లే ఖించారు. అనగా **శావిర్‌హుమ్ ఫిల్ అమ్రి** అనే సూక్తి అవతరించబడ్డప్పుడు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నిశ్చయముగా అల్లాహ్, అతని ప్రవక్తకు సలహాల అవసరము లేదు, కాని ఈ విధంగా అల్లాహ్ తఆలా నా సమాజమును కరుణించెను. కావున వీరిలో సలహాలు, అభిప్రాయములు సేకరించిన వారు మార్గదర్శనము, సన్మార్గమును కోల్పోరు. కాని సలహాలు సేకరించనివారు అవమానమును ఎదుర్కొందురు. వాస్తవానికి ఈ సలహాల అవసరం మహా ప్రవక్త స.అ.స.కు లేకుండెను. అయినను వారు అభిప్రాయములు సేకరించారు. తద్వారా ఈ సమాజము ఎల్లప్పుడు అల్లాహ్ తఆలా కరుణతో భాగము పొందాలని, సదా సన్మార్గము, సత్పథమును అవలంభించాలని, అవమానము నుండి దూరముండాలని వారు స.అ.స. ఇలా చేశారు.

మనలో సలహాల సేకరణ వ్యవస్థ కొనసాగుట మనపై అల్లాహ్ తఆలా ప్రత్యేక ఉపకారమే. ప్రతి అహ్మదీ సాధారణంగా, ప్రతి శూరా సభ్యుడు ప్రత్యేకంగా దీనిని గౌరవిస్తు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞత తెలుపవలెను ఎందుకనగా అల్లాహ్ తఆలా మన మార్గదర్శనము కొరకు తగిన ఏర్పాట్లు చేసెను.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అభిప్రాయాలు సేకరించు పద్ధతులు మూడుండెను. వాటిని ఖలీఫాలు కూడ కొనసాగించారు. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కూడ ఆచరించారు. **ఒకటవది:** ఏమనగా ఏదేని విషయములో సలహాలు సేకరించవలసి వున్నచో ఒక వ్యక్తి సాటింపు

చేసిన తర్వాత ప్రజలు సమావేశమయ్యేవారు. అప్పుడు వచ్చిన సలహాలు, అభిప్రాయముల తర్వాత మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీర్పు వెల్లడించేవారు. **రెండవ పద్ధతి:** ఏమనగా సలహాలు ఇచ్చే స్థోమత గల వ్యక్తులను మాత్రమే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పలిపించేవారు. అనంతరం ఈ కొద్ది మందితోనే సలహాలు సేకరించేవారు. మూడవ పద్ధతి ఏమనగా ఇద్దరు వ్యక్తులు కూడ గుమికూడదని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భావించినప్పుడు ఒక్కొక్కరిని విడి విడిగా పిలిపించి అభిప్రాయములు తీసుకునేవారు. హజ్రత్ అబూహురైరహ్ (రజి) ఇట్లు ఉల్లేఖించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కంటే ఎక్కువ సలహాలు సేకరించే మరో వ్యక్తిని నేను చూడలేదు. నేరుగా అల్లాహ్ తఆలాతో మార్గదర్శనము పొందు ప్రవక్త సలహాలు తీసుకున్నప్పుడు మీరు ఎంత ఎక్కువ సలహాలు తీసుకునే అవసరముందో అర్థము చేసుకోవలసిన అవసరమున్నది.

బదర్ మైదానములో కూడ అనుచరులు (రజి) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అభిప్రాయములు ఇచ్చిన తర్వాత వాటిని ఆచరించి చూపినారు. తమ ప్రాణాలను సైతం సమర్పించు కున్నారు. కావున మన శూరా సభ్యులు కూడ ఇట్లు గుర్తుంచుకోవలసిన అవసరమున్నది. మనము అభిప్రాయులు, తీర్పుల అనుమతి తర్వాత వాటిని ఆచరించుటకు ప్రతి త్యాగము సమర్పించవలెనని మొదటగా గుర్తుంచుకోవలెను. ఖిలాఫత్ వ్యవస్థ, జమాఅత్ వ్యవస్థకు సహాకారంగా ఉన్న ఈ శాఖకు మీరు సభ్యులని తామందరు గుర్తుంచుకోవలెను. కావున అభిప్రాయములు అందించేవారి అభిప్రాయములు సదుద్ధేశము, నిష్టాపరత ఉత్తమ ప్రమాణాలు కలిగి ఉండవలెను. ఈ విధంగా సలహాలు అందించేవారిపై గొప్ప బాధ్యత గలదు. వారు దైవభక్తిలో ఎంతటి స్థాయికి ఎదిగినారో తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. హజ్రత్ అలీ (రజి) గారి ఒక కథనము ఎంత వరకు తెలుపుతున్నదనగా వారిట్లనిరి. **శావిరుల్ ఫుఖహా వల్ ఆబిదీన్** అనగా ప్రతి ఒక్కరితో కాక వివేకవంతులు, ఆరాధకులతో మాత్రమే సలహాలు సేకరించండి. సభ్యుల స్థాయి ఇది. శూరాకు సభ్యులను ఎన్నుకునే వారికి కూడ ఇందులో ఉపదేశమున్నది. వారు అభిప్రాయము ఇవ్వగలిగే, ఉత్తమ ధార్మిక అవగాహన కలిగినవారు, ప్రార్థనలో ఉత్తమ ప్రమాణము కలిగినవారై ఉండ వలెను. ఈ ప్రమాణమును దృష్టియందుంచుకొని సభ్యులను ఎన్నికొన్నప్పుడు సభ్యులలో ఒక ప్రత్యేక తేడాను నేను గమనించినాను. ప్రజలు అల్లాహ్ తఆలా ఈ ఆదేశమును దృష్టియందుంచు కొనియే ఎన్నుకొన్నప్పుడు ఆయా ప్రతినిధులు తమ ప్రాతినిధ్య హక్కు చెల్లిస్తున్నారని వర్తమాన ఖలీఫా భావిస్తాడు. కావున ప్రతినిధులు తమ హక్కును చెల్లించనప్పుడు వారు జమాఅత్ సభ్యుల నమ్మకమును వమ్ము చేయడమే కాక వర్తమాన ఖలీఫా వద్ద కూడ తమ న్యాస హక్కును చెల్లించకుండా అవినీతికి పాల్పడుతున్నట్లగును.

శూరా ప్రాతినిధ్యము ఒక సంవత్సరము వరకుండును. ఇందులో వ్యవస్థతో సహకరించుట, తీర్పులను స్వయంగా ఆచరించుట, ఆచరింపజేయుట కూడ గలదు. మీ జమాఅత్‌ల ఎంత వరకు వర్తమాన ఖలీఫా తీర్పులను ఆచరిస్తున్నారో గమనించవలెను. కొన్ని సార్లు తీర్పు, పదవిదారుల అలసత్వ మునకు గురవుతుంది, ఆచరించవలసిన రీతిలో ఆచరించబడదు. ఇటువంటి పరిస్థితిలో సంబంధిత పదవిదారులకు, కేంద్రమునకు తెలయిజేయండి. ఈ ప్రపంచములో సాకులు తెలిపి తప్పించుకోగలరు, కాని అల్లాహ్ తఆలాతో ఏ విషయము దాగి ఉండదు. అతడు న్యాసముల గురించి ప్రశ్నించును. కొన్ని సార్లు ఒక పదవిదారునితో అభిప్రాయ భేదము ఏర్పడినప్పుడు కొందరు కేంద్రమునకు తెలుపుతుంటారు. కాని ఈ పద్ధతి సమంజసం కాదు.

జమాఅత్‌ల ద్వారా కొన్ని ప్రతిపాదనలు మరల పంపడమనగా అవి ఆచరించబడలేదని తెలుస్తుంది. ఇటువంటి జమాఅత్‌లు, పదవిదారులు ఇట్లు ఆలోచించవలెను. నిష్టాపరతను పాటించు, తమ న్యాసములను హక్కులను చెల్లించు, ఖిలాఫత్ విధేయత వహించు, తమ ప్రతిజ్ఞనను పాటించు పద్ధతేనా ఇది. జాతీయ కార్యవర్గము ఇట్లు పశ్చత్తాపము వెల్లడించవలెను. మేము దీనిని పూర్తిగా ఆచరింపజేయలేక పోయాము. కాని ఈ సంవత్సరం మేము ఆచరించెదము, ఆచరింపజేయలేక పోయినచో మేము నేరస్తుల మైపోతాము. తమ న్యాసముల హక్కులు చెల్లించనివారిలో మేము కూడ చేరుతాము. దీని ద్వారా కనీసం నిర్వహకులకు, ప్రతినిధులకు పెద్ద పెద్ద ప్రణాళికలు రచించి వర్తమాన ఖలీఫాకు పంపించి వాటిని ఆచరించకపోయినచో మేము నేరస్తులమైపోతాము, వర్తమాన ఖలీఫా నమ్మకమును వమ్ము చేసినవారమై పోతామనే భావన కలుగును. ఈ కోణములో సమాఅత్ పరంగా ఆత్మ పరిశీలన చేసుకోవడమే కాక వ్యక్తిగతంగాను శూరా ప్రతినిధులు, పదవిదారులు తమ తమ ఆత్మ పరిశీలన చేసుకోవలెను, ఇస్తిఘ్ఫార్ చేయవలెను, ఆచరించక పోవడానికి గల కారణాలను అన్వేషించవలెను. ఇటువంటి పరిశీలనల ద్వారనే జమాఅత్ వ్యవస్థను మనము సరిగ్గా నడిపించగలము. లేనిచో ఉత్త నోటి మాటల ద్వారా ఎలాంటి ప్రయోజనము కలుగదు.

తమ ఆచరణీయ ఉదాహరణలు, ప్రజలతో ప్రేమానురాగముతో కూడిన వ్యవహారము, వారి బాధను గుర్తుంచుకొనుట, వర్తమాన ఖలీఫా విధేయత ప్రమాణమును పెంచుకొనుట ప్రతి పదవిదారుని, శూరా ప్రతినిధి ప్రత్యేక గుర్తింపు అయినప్పుడు మాత్రమే మొత్తమ్మీద జమాఅత్‌లో ఒక విప్లవము ఏర్పడినట్లు చూడగలము. మనము మన ఆచరణ స్థితులను చక్కదిద్దుకొనుటకు ప్రణాళికలు రచించడంతో పాటు ఏకేశ్వరుడైన దేవుని సందేశము అందించుటకు, ప్రపంచమును మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము నీడన చేర్చుటకు విప్లవము  సృష్టించే ప్రణాళిక కూడ రచించుట శూరా నిర్వహన ఉద్దేశమేమని గుర్తుంచుకోవలసిన అవసరమున్నది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక ఆదేశము ఆధారంగా నిష్టాపరతను అవలంభిస్తు తమ బాధ్యతలను చెల్లించాలని సూచిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. నిష్టాపరతను పాటిస్తు తమ కర్తవ్య ములను నెరవేర్చుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలా మన తప్పులను, లోపాలను, బలహీనతలను విస్మరిస్తు తమ అనుగ్రహముతో ఎల్లప్పుడు కరుణిస్తు ఉండుగాక! ఆమీన్.

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ
اَعْمَالِنَا مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ،
عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِي الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ يَعِظُكُمْ
لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*